50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 1-6-1979

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 21

To Start Industries
For Project Reports
For Technical know how
Contact :
'INNOVATIONS'
9 A, M. T. H. Road,
MADRAS - 49
Phone : PP 662253

ORGANO
ELEPHANT BRAND
ఏనుగుమార్కు రబ్బర్ రోల్స్‌నే వాడండి
ఆర్గానో రబ్బర్స్ ప్రై. లి. ఢిల్లీ
బ్రాంచి : విజయవాడ

# రాజకీయ దురుద్దేశంతో జరుగుతున్న ఆందోళనలు!

## మొరార్జీ, రాష్ట్రపతి వచ్చినపుడు దీక్షలు లేవట - వాళ్లు 'జనతా' కాబట్టా?

ఒకసారి ఒకచోట వ్రాసిన విషయాన్ని మళ్ళీమళ్ళీ వ్రాయడం మా ఉద్దేశ్యంకాదు. అయినా నెల్లూరు అఖిలపక్ష కమిటీవారి రిలే నిరాహారదీక్షల ప్రకటనా పత్రాన్ని చూచిన తర్వాత, రాజకీయ దురుద్దేశ్యంతో ప్రభుత్వ వ్యతిరేకులు ఎట్లా ఆందోళనలు ప్రారంభిస్తుండేది, ఎంతగా దిగజారిపోతుండేది ప్రజలకు మరొకసారి ఎత్తి చూపడం అవసరమనిపించింది.

1-6-79 తేది నుంచి రైతులు రిలే నిరాహారదీక్ష చేయుటకు నిర్ణయించారట. మొదటి బ్యాచ్చిపిర్యాల రైతులట. జి.సి. కొండయ్య, అనం భక్తవత్సలరెడ్డిగారలు నాయత్వం వహిస్తారట; ఈదీక్షలు 13 తేదివరకు కొనసాగుతాయట. 16 తేది జిల్లావ్యాప్తంగా బంద్ జరుగుతుందట. అంతవరకు బాగనే వుంది. "4 తేది నెల్లూరుకు ప్రధాన మంత్రి రానున్నారు. కావున ఆరోజు, 8 తేదిన రాష్ట్రపతి రానున్నారు; కావున ఆరోజు రిలే నిరాహారదీక్షలు ఉండవు" అని అఖిలపక్ష కమిటీ కన్వీనరుగారు ప్రకటిస్తున్నారు.

★ ★ మా రాజకీయ పరిశీలకుడు ★ ★

రిలే నిరాహార దీక్షలు రైతులకోసమే అయితే, ప్రధాన మంత్రి, రాష్ట్రపతివచ్చే ఆ రెండు రోజులలో మాత్రం దీక్షలు ఎందుకు ఉండకుండా పోవాలి? వాళ్లు జనతాపార్టీ నాయకులనా? వారు వచ్చినపుడు ఆందోళనలు గిందోళనలు లేకుండా, ప్రశాంతంగా స్వాగతమివ్వాలనా? శ్రీ నీలం సంజీవరెడ్డిని జనతాపార్టీ నాయకునిగా ఇప్పుడు చిత్రించడం మాకు ఇష్టం లేదు. రాష్ట్రపతి అయిన తర్వాత తాను పార్టీలకతీతుణ్ణి ఆయన పదేపదే ప్రకటించుకుంటున్నారు కాబట్టి, ఆయన్ను ఒకపార్టీకి అనుబంధించడం ఉచితంకాదనే మా ఉద్దేశ్యం. కాని స్థానిక జనతాపార్టీవాళ్లే ఆయన్ను జనతాపార్టీ నాయకునిగానే పరిగణిస్తుంటే మనం చేయగలిగిందేముంది?

—కొరవ 7 వ పేజీలో



మే 31 తేది
మా ప్రారంభోత్సవానికి విచ్చేసిన
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ధన్యవాదములు-



మురళీకృష్ణ భవన్

స్వీట్సు, సావరీస్, కూల్ డ్రింక్స్

మద్రాసు బస్టాండు - నెల్లూరు

మురళీకృష్ణ స్వీట్సు- నోరూరించే ఆ రుచి మీకు మనస్ఫూర్తిగా తృప్తి!

# ఒంగోలుది ఒక విషాద గాథ!

## వందలాది గ్రామాలు వల్లకాడులయ్యాయి!

శ్రీకాకుళం జిల్లాలో తుఫాను బీభత్సం నెల్లూరుకంటె దారుణంగా, మూడింతలుగా కూడా జరిగింది. నెల్లూరుజిల్లాలో ఒకటి రెండుచోట్ల తప్ప ఊళ్ళలోకి నీరురాలేదు. కాస్త గట్టి కట్టడాలన్నవి ఏవీ కూలలేదు. పొలాంలో పైరు, పంటలు నాశనంకావడం మినహా పొలాలే పాడుబడిపోలేదు. ఆస్తి నష్టంతప్ప, ప్రాణనష్టం ఎక్కువగా జరగలేదు. కానీ ప్రకాశంజిల్లా పరిస్థితి అదికాదు. ఒంగోలు, కందుకూరు తాలూకాలలోనూ తుఫానులో గాలి ఉరుకి అల్లల్లాడిపోయాయి. పెద్దపెద్ద వటవృక్షాలు కూడా వేళ్ళతో సహా పెకిలించుకుని పడిపోయాయి. చెట్టు, పుట్ట, కొంప, గోడు అన్నీ ఏకమైపోయాయి. కనిగిరి తాలూకా, మార్కాపురంతాలూకాలో సగభాగం తుఫానుకంటే కూడా, చిన్నచిన్న వాగులు, చెరువులు పొంగి, గట్లులు తెగి మునిగిపోయాయి. ఒక్కొక్క ఊళ్లో పదుగురు, పదిహేను అడుగులు కూడా నీళ్ళు పారాయంటే పరిస్థితి ఎంత విషమించిందీ ఊహించుకోవచ్చు. కనిగిరిలో ఆ ఒక్కరోజే 443 మి. మీ. ల వర్షం కురిసిందట. అంటే ఏకాదివరం 24 గంటలలో కుమ్మరించిందన్నమాట. మీటికితోడు సముద్రం నీరు వాగులలోకివచ్చి, చెరువులు పొర్లాయి. అందువల్ల ఈ జిల్లాకు చెంపదెబ్బ, గోడదెబ్బ రెండూ తగిలాయి!

ఈ జిల్లాలో తుఫానునష్టం ఏది? ఎంత? ఏ ఊళ్లో ఎంతమంది చచ్చారు? ఎన్ని పశువులు మిగిలాయి? ఎన్నికొంపలు కూలాయి? ఎంత ఆస్తి ధ్వంసమైంది? ఇవన్నీ ఇంకా ప్రశ్నలుగానే వున్నాయి. అధికారులు ఉరామరిగ్గా చెప్తున్న గుడ్డిలెక్కలు తప్ప ఏ నష్టం, కష్టం ఎంతైందీ ఇదమిత్థంగా తేలలేదు. జిల్లాలో రెండులక్షల 20 వేలా 787 ఇళ్ళు కూలాయని, 15వేల పశువులు, లక్ష 20 వేల గొర్రెలు చచ్చాయని, మొత్తంమీద 228 కోట్ల రూపాయల నష్టం జరిగిందని కలెక్టరు చెప్తున్నారు. ఇవి ఖచ్చితమైన లెక్కలని చెప్పడానికి లేదు. ఊళ్లకు ఊళ్లే ఊడ్చుకుపోయిన సమయంలో నష్టం ఇదీ అని అంచనా వేయడం ఎట్లా సాధ్యమౌతుంది.

చావుల పరిస్థితికూడా అంతే. సర్కారు వారి లెక్కల ప్రకారం తాలూకావారీగా చావులివి:

ఒంగోలు: 51; కందుకూరు: 328; కనిగిరి: 88; పొదిలి: 5; దర్శి: 1; మార్కాపురం 4; అద్దంకి 1; చీరాల 6; మొత్తం: 485, ఇవికూడా ఏ ఆధారంలేని

—కొరవ 7 వ పేజీలో



ఊళ్లపా కెంపద్ద సముద్రపు నీరు ఉవ్వెత్తున పొంగింది. టెలిగ్రాఫ్ తీగెలు, చెట్లుకు తగులుకొనివున్న చెత్త నీటిమట్టానికి గుర్తు.



జీవనష్టం, పశునష్టంలో కలికివాయి చిత్రగుంటదే హృదయ విదారక పరిస్థితి_ సంస్కారం నోచుకోని ఒక పశు కళేబరం.

# రైతులకు వెంటనే మారటోరియం ప్రకటించాలి!

తుఫాను బాధితులకు సానుభూతి తెల్పుతూ: ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, రెవిన్యూమంత్రి జనార్దన రెడ్డి గారల సేవలను కొనియాడుతూ ఆచార్య రంగా ఢిల్లీనుండి పంపిన ప్రకటనను దిగువ ఇస్తున్నాము—

నెల్లూరుకు ఎంతదెబ్బ! ఎంత కష్టం, ఎంతనష్టం! తుఫాను ఒంగోలుకు మరీ అధికంగా నష్టం కలిగించింది. 1927 లో ఇదే విధంగా జరిగింది. అప్పుడు దేశభక్త వెంకటప్పయ్య ఆదుకొన్నారు. ఇప్పుడు మన ముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రి ప్రభుత్వ బలంతో తోడ్పడుతున్నారు.

వందల సంఖ్యలో ప్రజలు మరణించారు. పశువులు 30 వేలదాక నష్టమయ్యాయి. సంవత్సరాల తరబడి కష్టించి పెంచుకొన్న ఫలవృక్షాలు తోటలు ఎన్నో పోయాయి. పొలాలలోని పంట, గోదాములలోని ధాన్యం, పొగాకు మిరప చెరకు అంతా నాశనమైపోయాయి ఇప్పటికే తోటల మరమ్మత్తు, పెంపకం వగైరాలకు అప్పులుచేసి పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు మరింత భారంతో రైతాంగం కృంగిపోతున్నది.

అందుకే రాజ్యసభలో శ్రీ నరసింహారెడ్డి సావధాన తీర్మానంపై జరిగిన చర్చలో వెంటనే మారటోరియం ప్రకటించాలని నేను గట్టిగాపట్టుబట్టాను. తరికలు, మట్టిగోడలుపూరికప్పుల ఇళ్ళుగల వ్యవసాయ, కూలీలు, హరిజన గిరిజనాదులకు తిరిగి ఆశ్రయం ఇవ్వాలికదా! వారికి నూరో, నూటయాభై రూపాయలో ఇస్తే సరిపోతుందా? వెదురుబొంగు కొనాలన్నా 4, 5 రూపాయలు కావాలనే! కనుక, వారికి శాశ్వతమైన ఇళ్ళు కట్టించిపెట్టాలని నేను గట్టిగా కోరుతున్నాను, అని శ్రీ చెన్నారెడ్డి ఇక్కడ నాతో అన్నారు.

రైతులు నెలల పర్యంతం నిరుద్యోగం ఎదుర్కొంటున్నారు. వారు తిరిగి మరమ్మత్తులు చేసుకొని, వ్యవసాయపుపనులు సాగించాలి, అందుకు పెట్టుబడి కావాలి. మరి, ఇదంతా సమకూర్చుకోవాలంటే వారికి వున్న వనరులేమిటి? ఉద్యోగం ఏముంది?

—కొరవ 7 పేజీలో


Andhra Pradesh State Electricity Board

## TENDER NOTICE

Sealed tenders for the following works will be received from the intending contractors by the Executive Engineer, TLC, Division, Nellore at his office up to 3-00 p, m. on 14-6 79 and will be opened on the same day on or after 4-00 p m by executive Engineer TLC, Nellore in the presence of such of the tenderers or their authorised representatives, who may desire to be present.

| Specn. No. | Description of work | Approx. value of work | Form of contract | E.M.D. to be paid | Cost of specn. in person | Cost of specn. by post |
|---|---|---|---|---|---|---|
| 4/79-80 | Erection of 1 No, Arcon shed of 11,45x 9.15 mts, size at Palamaneru (Chittoor dt,) 132-33 KV sub station, | Rs, 15,330 | K2 | Rs,385 | Rs, 10-40 | 13-90 |
| 5 ,, | Providing periphery fencing at Palamaneru (Chittoor dt.) 132-33 KV sub-station, | Rs, 14,700 | K2 | Rs,370 | Rs, 10-40 | 13-90 |
| 6 ,, | Providing security fencing at Palamaneru (Chittoor dt,) 132-33 KV substation | Rs, 40,300 | K2 | Rs. 1010 | Rs, 26-00 | 29-50 |
| 7 ,, | Excavation, stubsetting and concreting of Gudur-Podalakur 33 KV, DC, line, for railway crossing span, at Gudur (Nellore dt,) | Rs, 17,500 | K2 | Rs, 440 | Rs, 20-80 | 24-30 |

Copies of the tender schedules can be had during office hours up to 5 pm on 12-6-79 on paymeet by way of D, D, drawn in favour of Executive Engineer, TLC, Nellore payable at State Bank of India, Cuddapah, No other mode of payment will be accepted, The cost of the tender specifications will not be refunded under any circumstances,

The board will not be responsible for the postal delay, if the tender schedules are obtained by post,

EXECUTIVE ENGINEER TLC, Barracks, Nellore.
Phone: 743 (Office) Grams, Translicon,



St. Joseph's English Medium School
లో చదువుపిల్లలకు

RESIDENTIAL HOSTEL

L. K. G. నుండి V std. వరకు
అడ్మిషన్సు తీసుకొనబడును

మా ప్రత్యేకతలు:—

★ అనుభవజ్ఞులైన, అధ్యాపకులచే ఉత్తమశిక్షణ
★ ఆరోగ్యవంతమైన, మాంసాహారభోజనము
★ వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ
★ ఆటలందు ప్రత్యేకశ్రద్ధవహించుట

రెండు సంవత్సరములలో, మీ పిల్లలను ఇంగ్లీషు మాట్లాడేట్లుగా తయారుచేయగలము.

వివరములకు: ఫోన్: 220. లేక జ్యోత్స్న మెడికల్స్
18/204 సజానందవారివీధి - నెల్లూరు.

# వీళ్లు రైతులకోసమే ర్యాలీలో నడిచారంటారా?

అఖిలపక్షాల ఆధ్వర్యాన 27వ తేది రైతు ర్యాలీ జరిగింది. జనతా, మార్క్సిస్టు, సి. పి. ఐ, స్వర్ణసింగ్ కాంగ్రెస్ పార్టీలు అందులో పాల్గొన్నాయి. అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు; మాజీకేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి; కాసు బ్రహ్మానంద రెడ్డిగారి సోదరుని కుమారుడు, నరసారావు పేట ఎం. ఎల్. ఎ. శ్రీ కాసు కృష్ణారెడ్డి; శ్రీ ఎల్.వి. కృష్ణారెడ్డి; జక్కా వెంకయ్య (మార్క్సిస్టు); బసవారెడ్డి శంకరయ్య; ఎం. ఎల్.ఎ. శ్రీ వెంకయ్యనాయుడు; శ్రీ టి. సి. కొండయ్య; వ్యక్తిగతంగా ఇందిరాకాంగ్రెస్‌వారైన ఆనం సంజీవరెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి; కర్షకసమాజం పక్షంగా శ్రీ దేవిరెడ్డి కోదండరామరెడ్డి ప్రభృతులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనలో రెండుమూడు వేలమంది పాల్గొని వుండవచ్చునని అంచనా. అయితే ఉత్సవంలో రైతులకంటే, చేనేత కార్మికులు, వ్యవసాయ కూలీలు ఎక్కువగా కనపడ్డారు. 'రౌతా రౌతా' నినాదాలు లేవు. వెంకయ్యనాయుడు మాత్రం 20వ తేది జి. ప. గెస్టుహౌస్‌లో ముఖ్యమంత్రి వచ్చినపుడు గుమిగూడిన జనంచేసిన నినాదాన్ని పునరుద్ఘాటించారు:

"రేడియోలో ఇస్తానన్నదెంత?"
"రూ 250 లు"
"ఇస్తున్నదెంత?"
"రూ 150 లు"

> తుఫాను
> రాజకీయాలలో
> రఘునాథ రెడ్డి
> సంజీవ రెడ్డి
> శ్రీనివాసులు రెడ్డి

తక్కిన రూ 100 ఏమైంది అని ఆనాటి నినాదం; మిగిలిన రూ 100లు కూడా ఇవ్వాలి అని వెంకయ్యనాయుడు నినాదం. అంతే తేడా! దీన్నిగూర్చి వెనుక చర్చించుకొందాము.

ప్రదర్శకులు కలెక్టరు మురళీధర్‌ను ఆఫీసులో కలుసుకొని నివేదిక సమర్పించారు. శిస్తులమాఫీ, లోన్లవసూళ్లువాయిదా; తక్కువకాలపు అప్పులను దీర్ఘకాలిక ఋణాలుగా మార్చడం; రైతుల తుపాను నష్టాలకు పరిహారం వగైరా కోర్కెలను కోరారు. చేనేత కార్మికుల సహాయాన్ని గూర్చి కూడా ప్రస్తావించారు. శిస్తు రెమిషను, ఋణ బకాయీల వాయిదా ఉత్తరువులు జారీచేశామని; ఋణాలను దీర్ఘకాలానికి మార్చడానికి బ్యాంకుల సమ్మతిపొందవలసి వుందని కలెక్టరు చెప్పారు. ఆతరువాత ఎల్. వి. కృష్ణారెడ్డి గారు లేచి, నాలుగు రోజులు టైం ఇస్తున్నాం, ఈలోగా రైతులకు సహాయం జరక్కపోతే ప్రత్యక్ష చర్యకు పూనుకుంటాం అని కలెక్టరుకు "అల్టిమేటం" ఇచ్చారు. కృష్ణారెడ్డిగారి ఈ వీరావేశం తప్ప ప్రదర్శనంకాని, రాయబారంకాని ప్రశాంతంగా హుందాగా సాగిపోయాయని పరిశీలకులన్నారు.

రాయబారం తర్వాత బ్యాంకి ఆవరణంలో శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. నాయకులందరూ మాట్లాడారు. రఘునాథరెడ్డిగారి ఉపన్యాసంలోని రెండు మాటలు గమనార్హాలు! వ్యాపారులు, పారిశ్రామికులకు అప్పుగా ఇచ్చిన 800 కోట్ల రూపాయలను రాని అప్పులక్రింద రద్దుచేయడం జరిగిందని; నౌకాయాన సంస్థకు నూటికి సంవత్సరానికి రెండున్నర రూపాయల వడ్డీతో

—కొరవ 10 పేజీలో

# తుఫాను నష్టం ఇంకా గుడ్డిలెక్కే!

ఇరవైరోజులు దాటుతున్నా, ఇంకా గుడ్డిలెక్కలే చెప్తున్నారు అధికారులు. సమాచార సేకరణ జరుగుతూందంటారు; గ్రామాల వారీగా సమగ్రంగా సేకరిస్తున్నామని చెప్తున్నారు. కానీ అరిత్రగుప్తుని లెక్కలేమిటో ఇంతదాకా తేలలేదు. పల్లెలకు జరిగిన నష్టమెంత? ఏయేతాలూకాలకు ఎంతెంత నష్టం వాటిల్లింది? ఏయేవర్గాలకు ఎంతెంత నష్టం సంభవించింది? ఎటువంటి నష్టం కలిగింది— చెప్పేవారేరి? నిన్నొక అంకె ఇస్తే, ఈరోజు వేరొక అంకె చెప్తున్నారు. అందే ఇంతదాకా అధికారులకే సరైన అవగాహన, అంచనా లేదనుకోవల్సి వస్తూంది. మూడువారాలైనా ఇంకా పరిస్థితి ఇంత అయోమయంగా అస్తవ్యస్తంగా ఉందంటే ఏమనుకోవాలి?

వారం పదిరోజులక్రితం కొన్ని వివరాలు, లెక్కపక్క లిచ్చారు. అందులో, మరణించినవారి సంఖ్య 41 అన్నారు. మొన్న బుధవారం ఉదయం ఆకాశవాణి ప్రాంతీయవార్తల్లో 79 అని హైదరాబాదు అధికారిక వర్తమానం వచ్చింది. మరి ఆ అంకె ఇక్కడెందుకు తెలియచేయరేదు?

వారం క్రిందటి వివరాల ప్రకారం. పశునష్టం 11,487; గొర్రెలు 11,087; కోళ్ళు లక్ష 6 వేలు, కోళ్ల ఫారాలు 300. ఏటివల్ల కలిగిన నష్టం 82 లక్షలా 82 వేలు. పూర్తిగా కూలిన ఇళ్ళు లక్ష 78 వేలా 530; పాక్షికంగా నష్టమైన ఇళ్ళు 50 వేలా 8 వీటి నష్టం ఉరామరిగ్గా 75 కోట్లా 22 లక్షలు.

పోతే వరి 38,885 ఎకరాల్లో నష్టమైందని; దానివిలువ 2 కోట్లా 95 లక్షలని తేల్చారు. నిమ్మతోటలు 4,201 ఎకరాల్లో దెబ్బతిన్నాయి; వాటి ఖరీదు 4 కోట్లా 62 లక్షలు. తమలపాకులు—2,465 ఎకరాలు; నష్టం 2 కోట్లా 71 లక్షలు. మిరప 2,115 ఎకరాలు; నష్టం కోటి 12లక్షలు. ప్రత్తి—1,600; నష్టం 50 లక్షలు. అరటి 636 ఎకరాలు; నష్టం 38లక్షలా 16వేలు. ముంతమామిడి—1,800 ఎకరాలు; నష్టం 31 లక్షలా 50 వేలు. ఉసక—500 ఎకరాలు; 26 లక్షలు. వెంకాయ 140 ఎకరాలు, 14 లక్షలా 70 వేలు. కూరగాయ తోటలు 250 ఎకరాలు; 13 లక్షలా 75 వేలు. మామిడి—866 ఎకరాలు, 12లక్షలా 90 వేలు; చెరుకు 117 ఎకరాలు, 12

—కొరవ 11 వ పేజీలో

> పల్లెలనుండి
> తుఫాను వార్తలు


## సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు




ఫ్రిల్డ్ 20:20

భారతదేశంలో రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ) వారు ప్రప్రథమముగా "ప్రిల్డ్" పద్ధతిలో సంకీర్ణ రసాయనిక ఎరువు సుఫల (ANP) 20 : 20 అను పేరుతో విడుదల చేసినారు. ఈ "ప్రిల్డ్" రసాయనిక 20 : 20 ఎరువు. వారిచే ట్రాంబేలో ఆధునిక పద్ధతిలో క్రొత్తగా నిర్మింపబడిన కార్ఖానాలో తయారు చేయబడినది.

ఈఎరువు భారత దేశములో మొట్టమొదటి సారిగా ప్రిల్స్ రూపములో తయారుచేయ బడుచున్నది.

మొక్కలకు అత్యధికముగాను, త్వరగాను పోషక పదార్థములను అన్ని దశలలోను అందించుటకు ఒకే పరిమాణముగల ప్రిల్స్ రూపములో యుండి, మంచి శక్తివంతముగా తయారు చేయబడుచున్నది, 20:20

ఈ ఎరువు ఆహార పంటలకు వరి, జొన్న, సజ్జ మరియు పొగాకు, ప్రత్తి మిరప వాణిజ్య పైరులకు ఉత్తమమైనది

రైతుల ఉత్తమ ఎన్నిక ఆర్.సి.ఎఫ్. వారి ప్రిల్డ్ 20:20

RCF

రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
5-10-173 ఫతెమైదాన్ రోడ్, హైదరాబాద్-500004.

# జగ్గయ్య రజతోత్సవం జగద్ధితంగా జరిగింది!

కొంతకాలం క్రితం బాపట్లలో జరిగిన ఒక సినిమాసభప్పు వేదికమీద ఒక ప్రముఖరచయిత, తెలుగుసినిమా మూడు రేవులూ ఆరు ఫ్యాక్టరీలుగా వర్ధిల్లుతున్నదని వ్యంగ్యంగా ఒక చురుపురిస్తే, అందులోని సునిశిత వ్యాఖ్యానానికి, హాస్యానికి మురిసిపోయి పొట్టచెక్కలుగా నవ్వగలిగిన విశాలహృదయుడు జగ్గయ్య. తెలుగు సినిమా యెటువంటి దుస్థితిలోవుందో ఆయనకి బాగాతెలుసు. తెలిసిమాత్రం యేం చేయగలడు - ఒంటరిగా అభిమన్యుడిలా పోరాడి కూలిపోవడానికి యిది కథకాదు మరి. సినిమా సమస్యలు చర్చించినా, రాజకీయాల రహస్యాలు గుసగుసలాడినా, సాహిత్య సమాలోచనం జరిపినా, ఆయా సందర్భాలలో అక్కడవున్న యితరులకు జగ్గయ్య ఒక ఆకర్షణ అవుతాడు.

గోపీచంద్ పిలుపువిని, ఢిల్లీలోచేస్తున్న రేడియో ఉద్యోగానికి ఉద్వాసనచెప్పి మద్రాసుచేరిన జగ్గయ్య, ఈ మూడు దశాబ్దాలకాలంలో సుమారు రెండువందల చిత్రాలలో నటించాడు. ఆయన ఎటువంటి పాత్రలు వేశాడో, యెట్లాచేశాడో ఇప్పుడు తెలుగువారికి ప్రత్యేకంగా వివరించి చెప్పవలసినపనిలేదు.

జగ్గయ్య చలనచిత్ర జీవిత రజతోత్సవం రెండేళ్లక్రితమే జరగవలసింది. దివిసీమ తుఫాను అనేక ఉత్సవాలతో పాటు ఈ సంరంభాన్నికూడా వెనక్కినెట్టింది. ఇటీవల(8 తేదిన) హైదరాబాదులో జగ్గయ్య చలనచిత్ర రజతోత్సవం రంగరంగ వైభంగా జరిగింది.

సుమారు నలభై రోజులపాటు హైదరాబాదు ప్రజల్ని విపరీతంగా ఆకర్షించిన ''కృష్ణదేవరాయ'' రూపవాణి కార్యక్రమం జరిగిన ప్రదాన రంగస్థల వేదికమీద, పబ్లిక్‌గార్డెన్సులో సుమారు పదిహేన్నెండు వేలమంది ప్రేక్షకుల సమక్షంలో జగ్గయ్య చలనచిత్ర జీవిత రజతోత్సవం సాయంకాలం ఆరుగంటలకు ప్రారంభమైంది. పలువురు చలనచిత్ర పారిశ్రామికులు, నటులు తరలివచ్చారు. రాజకీయ రారాజులు రేకపోయినా, మంత్రి సామంత



ప్రభువులు అధికసంఖ్యలోనే ఆహ్వానాన్ని మన్నించారు. అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, డా. సి. నారాయణరెడ్డి. ఆరుద్ర, కాకరాల, రావు గోపాలరావు, మోదుకూరి జాన్సన్, మంత్రులు మాణిక్యరావు, గంగారెడ్డి మాట్లాడారు, మంత్రి మదన్‌మోహన్ అధ్యక్షతవహించారు, అలవాటుప్రకారం షూటింగునుండి వచ్చినట్లే ఆలస్యంగానే వచ్చారు జగ్గయ్య.

ఉపన్యాసాలలో నారాయణరెడ్డిగారి ఉపన్యాసం, జగ్గయ్య వ్యక్తిత్వ సౌగంధికా పరిమళాన్ని వాతావరణమంతా వ్యాపింపచేసింది. మద్రాసు తెలుగు సినీఆర్టిస్టు అసోసియేషన్‌వారి సన్మానపత్రం కొత్త తరహాగా, పసందుగావుంది. దాన్ని కాకరాల చదివినతీరు జనరంజకంగావుంది.

గంగారెడ్డిగారు ఉపన్యాసాన్ని ఉర్దూలో మొదలెట్టగానే జనం వెనకనించి నానా అల్లరీచేశారు, ఆహ్వానసంఘం కార్యదర్శిగారికి చాలా ఆగ్రహం కలిగింది. సభావేదికనుంచి యిట్లా గర్జించారు. ''మేమేమి మీదగ్గర డబ్బు వసూలుచేయలేదు. దేవార్పుగా సినిమాతారల్ని చూస్తూ, యింకా గొడవచేస్తారా, జాగర్త. హు!''-ఎంతో ఆరోగ్యకరమైన, ఉత్సాహభరితమైన, ఉన్నతమైన, సంస్కారవంతమైన వాతావరణంలో జరుగుతున్న సభలో ఈమాటలు ప్రేక్షకుల మనసును చివుక్కుమనిపించాయి. జగ్గయ్య లోలోపల బాధపడివుంటాడు. అక్కినేని తన సహజ ధోరణిలో, చాలా హుషారుగా ఉపన్యసించారు. ''ఈయన మా సినిమాలలో విలన్ వేషానికి పనికివచ్చేట్టున్నా''డని మెత్తమెత్తగానే కార్యదర్శికి అంటించాడు.

జగ్గయ్య 1967 లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఒంగోలునుంచి గెలిచినసంగతి ప్రస్తావనకొచ్చింది. గుమ్మడి తన ప్రసంగంలో, సినిమావాడేగదా, ఓడిపోయినా పరవాలేదనే తేలికదృష్టిలో ఆనాటికాంగ్రెస్ అధిష్ఠానవర్గం జగ్గయ్యకి పార్టీ టిక్కెట్టిచ్చిందని అన్నాడు. ఒంగోలు అరోజుల్లో కమ్యూనిస్టుల కంచుకోట. అక్కడ కాంగ్రెసుగెలవదని నాయకులకు గట్టినమ్మకం. అయినా జగ్గయ్య గెలిచాడు. కమ్యూనిస్టుల కంచుకోటమీద కాంగ్రెస్ జెండాను ఎగురవేశాడు జగ్గయ్య. ఓడిపోతాడనుకుని ఏల పెట్టేదని గంగారెడ్డిగారన్నారు. జగ్గయ్య

—కొరవ 10 వ పేజీలో

# కొత్తదర్శకులు వస్తున్నారు- కానీ కొత్తదనం ఏది?

తెలుగు సినిమా పరిశ్రమలో కొత్త దర్శకుల బాదిరా రోజురోజుకు పెరిగిపోతూంది. మున్నెన్నడూ లేనంత మంది కొత్త దర్శకులు ఇప్పుడు చిత్రరంగంలో ఉన్నారు. ఉదాహరణకు కొందర్ని పేర్కొంటాము—

'క్రాంతి' దర్శకుడు మంజులూరి భీమేశ్వరరావు: 'పాము - పగ'కు దర్శకత్వం వహిస్తున్న గిరిధర్, ఇల్లే స్వర్గం. టి. సత్యనారాయణమూర్తి: 'స్నేహహస్తాలు'-ప్రతాప్, 'పునాదిరాళ్ళు'-రాజ్‌కుమార్: 'దొంగపోరులు'-వెంకటేశ్వరరావు 'గాలివాన'-ఆనందమోహన్: 'సమూరి కర్తున్నాం చందాలివ్వండి' - నాగేంద్రప్రసాద్. రాస్తూపోతే ఈ బాబిరా ఇట్టికి ముట్టికి అవుతుంది. పీడుగాక ఇటీవల్నే చిత్రరంగంలోకి దర్శకులుగా ప్రవేశించిన యువకులసంఖ్యకూడా జాస్తిగానే ఉంది. మొత్తమ్మీద కాస్త ఓపిగ్గా ఆనాధలెక్కలు సేకరించగలిగితే మన తెలుగు పరిశ్రమలో పాత కొత్త దర్శకులసంఖ్య శతమానం దాటి ద్విశతమానానికి దగ్గరవుతుంటుందని ఖచ్చితంగా చెప్పవచ్చు.

మునుపటిరోజుల్లో ఒక్కొక్క దర్శకుడు ఏకకాలంలో నాలుగైదు చిత్రాలకు దర్శకత్వంవహిస్తుండేవాడు, ఆదుర్తి సుబ్బారావు వంటి గిరాకీ దర్శకులైతే ఏకమొత్తమ్మున ఏడెనిమిది చిత్రాలకుకూడా దర్శకత్వం వహించేవారు. ఏకే ఒక దర్శకుడు ఒకేసారి అన్ని చిత్రాలకు దర్శకత్వం వహించడం వల్ల అన్నిటికీ న్యాయం చేయలేకపోవచ్చునని: ప్రతిదాన్నీ పర్యవేక్షించలేకపోవచ్చునని అనుకోవాలి. అందుకనే ప్రత్యేకత వంటి దర్శకులు ఒకచిత్రం పూర్తిచేసి మరొక చిత్రం చేపట్టేవారు.

### సినిమా వార్తలు

ఏకే తెలుగు సినిమాలకు దర్శకత్వం వహించడానికి ప్రతిభ, వ్యక్తిత్వాలకు ఫార్ములా ఒంటబడితే చాలు అనే సిద్ధాంతకర్తలున్నారు. వారికొక్క నమస్కారం. ఇంతకూ దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెత మన సినిమా పరిశ్రమకు బాగా తెలుసుగనుకనే, ఒకసారి అనేకచిత్రాలకు దర్శకత్వం వహించే దర్శకులు, రాసే కథకులు, నటించే నటులు రానురను తక్కువగా వస్తున్నారు.

ఇప్పుడా దోరణి తగ్గిందనిగాదుగానీ, ఒకదర్శకుడికి ఒకచిత్రం దొరకడమే కష్టంగా తయారైంది. కారణం ఏదైతేనేం కొత్తదర్శకులు వస్తున్నారు.

కొత్త దర్శకులు రావడమంటే కొత్త

—కొరవ 10 పేజీలో





★ M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 2
★ M/s లక్ష్మీ ట్రేడింగ్ కో: సంతపేట, నెల్లూరు
★ M/s రహీం టింబర్ డిపో: రైల్వేగేటుదగ్గర, నాయుడుపేట, నెల్లూరుజిల్లా
★ M/s వాకిచర్ల వీరయ్య, సంతపేట, నెల్లూరు
★ M/s దేవిశెట్టి నమ్మాళ్వార్‌శెట్టి కోవూరు, నెల్లూరుజిల్లా
★ M/s రావ్ అండ్ కుమార్ 9-238 ట్రంకురోడ్డు, నెల్లూరు
★ M/s సప్తాద్రి ఏజన్సీస్ 608-16 శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు
★ M/s టంగుటూరి గురవయ్య అండ్ కో: కావలి నెల్లూరుజిల్లా
★ M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో. గూడ్సు షెడ్డు ఎదురుగా గూడూరు- నెల్లూరుజిల్లా.



# జనవాణి

## ఆర్. టి. సి. బస్సుల ఆయుస్సెంత?

ఆమధ్య నెల్లూరు నుంచి వస్తే రుపు ఒక ఆర్. టి. సి. బస్సు వేసి రెవిన్యూ మంత్రిగారి అమృత హస్తాలతో ప్రారంభోత్సవంకూడా జరిపించారు. అది మంత్రి గారి మరిగాలి పర్యటన మాదిరే ఆరోజు తిర్రి, బుర్రుమని అరుత్రివ్వులు తిరిగి మరునటిరోజుకి అయిపులేకుండా పోయింది ఆరోజు దాని జోరుచూసి, ఎప్పుడూ ఇదే మాదిరి తిరుగుతుందా అని కుతూహలం పట్టలేక కండక్టర్నే అడిగాను. అతగాడు, ఈ బస్సు కు ఇప్పట్లో ఏ ఢోకా లేదని, నాలుగు కాలాలపాటు మూడు ట్రిప్పులు అరు దబ్బులుగా వర్ధిల్లుతుందని, అయితే పెంచలకోన తిరునాళ్ళ అయిపోయేంత వరకు దీనికి శని పట్టి వుంటుందని జాతకం చదివాడు.

పెంచలకోనతిరునాళ్ల అయిపోయింది. ఉపాదికూడా వచ్చిపోయింది. ఆ బస్సుకు పట్టిన శని వదలకనో, ఏమో అది మళ్ళీ వచ్చేటి రోడ్డు ఎక్కలేదు. మునుపొక సారి నెల్లూరునుంచి బుచ్చికి ఇచ్చే ఒక బస్సు వేశారు. అదికూడా మూడురోజుల పాటు దరణకలుగా తిరిగి, ఆపైన అలిసి

(3వ పేజి కొరవ)

అగిపోయింది. దానికి ఇంకేం శని పట్టిందో మరి.

నిజానికి ఈ బస్సులకు కండక్టరు చెప్పినట్టు పెంచలకోన తిరునాళ్లో, మరొకటో కాదు శని. ఆ రూటు పైకి వేసే బస్సుల మొదటి ట్రిప్పులే వీటికి అష్ట దుష్ట గ్రహాలు. ఈ గ్రహాల ధాటికి నిలువలేక ఆర్. టి. సి. బస్సుల ఆయుర్దాయం మరీ క్షీణించిపోతున్నది. ఇట్లా ఒకటి రెండు రోజులలోనే వీటికి ఆయుస్సు తీరుతున్నది. అయినా ప్రజలలోగాని, అధికారులలోగాని చలనం రావడంలేదు. అదే మన ఖర్మ!

—ఒక ప్రయాణీకుడు

★

## మేము—మీరు

(3వ పేజి కొరవ)

వదం వంటిదే నాస్తికత్వం అన్న చలం వాదనకూడా ఆ పరిధిలోనిదే.

ఆధ్యాత్మికంగాకానీ, మేధోపరంగాకానీ మనం మరుగుజ్జులం. మనకు అర్థంకాని విషయాలు అనేకం ఉన్నాయని సవినయంగా ఒప్పుకోవాలి. అంతే,

మద్రాసు కె. వి. రమణారెడ్డి

చలంతో నేను చాలా సన్నిహితంగా ఉండేవాణ్ణి — విజయవాడలోను, నెల్లూరులోను! మొదటిసారి ఆయన్ని విజయవాడలో కలుసుకున్నాను. అప్పుడాయన గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజిలో టీచరుగా ఉండేవారు.

నెల్లూరులో చలం రౌండు కపారి పాళెంలో వుంటుండి, తర్వాత దారకామకు మారారు. దారకాములో అన్నారిగారి ఇంట్లో వుండేవారని జ్ఞాపకం. అప్పట్లో సంఘసేవకుడు ఇస్కా- వెంకయ్యకూడా చలంతో సన్నిహితంగా ఉంటుండేవాడు.

నేను అప్పట్లో టౌనుహాల్లో ప్రదర్శించిన వినోదకార్యక్రమాల్లో చలం పాల్గొన్నారు. ఆయన నాయుడుబావ, నేను ఎంకి. ఇప్పుడా ప్రదర్శన ఎంతమందికి జ్ఞాపకముందో తెలియదుకానీ, అప్పట్లో 'జమీన్ రైతు' 'ఎంకి గడ్డం తేసుకోడు మరచిపోయినట్లుంది' అని ఎగతాళిగా వ్యాఖ్యానించిందికూడా.

మద్రాసు -డాక్టర్ వి. చంద్రశేఖరం

★


WANTED

A RETIRED B. Ed., TEACHER

Apply Immediately with Minimum Required Salary.

CORRESPONDENT,
RAVI ENGLISH MEDIUM CONVENT
Dodlavari st., BUCHIREDDYPALEM
Kovur Tq., Nellore Dt.,

N. B:- Re-opening: 6—6—79. Admissions to L.K.G. U.K.G., 1, 2 & 3 Classes may be stopped by 30th June 1979.



Prestige ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కర్లు





SALES & SERVICE
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోన్ 1212



WANTED

Sales agents on Salary-cum Commision forEllora Fabrics India- Ismail Nagar- Meerat City (U. P.) Manufacturing Fabrics for Ladies Gents. TA/DA Advance,


### టెండరు నోటీసు

ఊటుకూరు గ్రామ పంచాయితీకి 1979_80 సంవత్సరమునకు సదరు అంటుము యెదురుగా చూపబడిన ధరావత్తు సొమ్ము చెల్లించినవారి వద్దనుండి తే 10_6_79 ది సాయంకాలం 3 గంటలలోగా యీక్రింద సంతకముచేసిన వారిచే సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. యితర వివరములు పంచాయితీ ఆఫీసునందు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

సప్లయిచేయవలసిన వస్తువుల వివరము:
వీధివిద్యుద్దీపములకు కావలసిన ట్యూబ్‌లైట్లు 40 వాట్సు, 60 వాట్సు 4' మరియు 2' ట్యూబులైట్లు సప్లయిచేయుట. ధరావత్తు రు. 25_00 లు.

పి. సుదర్శనం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఊటుకూరుగ్రామ పంచాయితీ.


శ్రీ వెంకటేశ్వరా ఫైనాన్సు కార్పొరేషన్
బుచ్చిరెడ్డిపాళెం

తే 26_5_79 న 62 వ డ్రా ఫలితములు
ఒక్కొక్కరికి రూ 216 లు వంతున
1) 248 వేజూరు రామచంద్రారెడ్డి, ఎర్రాయపాళెం
2) 260 వరిటూరు కృష్ణయ్య, సన్ఆఫ్ రోశయ్య, ఆత్మకూరు
3) 28 యక్కల వెంకటశేషమ్మ, డాటర్ ఆఫ్ సుబ్రమణ్యం, బుచ్చి
4) 835 పామూరు సురేష్, సన్ఆఫ్ దయాకరరెడ్డి, పార్లపల్లి
5) 485 కావలి పొంటయ్య, సన్ఆఫ్, వెంచయ్య, సంగం

మేనేజింగ్ పార్టనర్
మిట్టదొడ్ల చినపెంచలయ్య


### జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సర చందా | రు 25_00 |
| 6 మాసములకు | రు 18_00 |
| విడిప్రతి | రు 00_50 |






Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)